ప్రజాశక్తి

ఆదివారం 2 జూలై 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా







వార్త 4లో

ప్రజాశక్తి ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన జనం

ఆహారపు అలవాట్లలో మార్పుతోనే అనారోగ్యాలు

- ఎన్‌టిర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు
- వైద్య రంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ
- ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ప్రజాశక్తి వైద్య రంగ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, చిత్రంలో డాక్టర్ జి.సమరం, డాక్టర్ ఎం.కిరణ్ తదితరులు

వార్తలు మెయిన్, టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో



కృష్ణాజిల్లాలోకి ప్రవేశించిన పోలవరం పోరుకేక మహా పాదయాత్ర

ప్రజా కోర్టులో శిక్ష తప్పదు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు


- కృష్ణాజిల్లాలోకి పోలవరం పోరు కేక మహా పాదయాత్ర ప్రవేశం
- బొమ్ములూరు వద్ద ఘన స్వాగతం

జగనన్న సురక్ష ద్వారా ధృవపత్రాలు పొందండి

ఎన్‌టిఆర్ కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా 57వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరి పేటలో నిర్వహించే శిభిరాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్‌లతో కలిసి జగనన్న సురక్ష శిభిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ పరిధిలోని వాలంటీర్లు సేకరించిన ప్రజా సమస్యలను ఈ శిభిరాల ద్వారా పరిష్కరిస్తున్నారని ప్రజలకు అవసరమైన జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంభ వివాహ ధృవీకరణ పత్రాలు, లావాదేవి మ్యుటేషన్లు, సిసిఆర్‌సి కార్డులు, మొబైల్‌కి ఆధార్ అనుసందానం, కొత్త రేషన్ కార్డు లేదా కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాలు, వివరాలలో మార్పులు, చేర్పులు వంటి 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా అందజేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన రోజువారి సేవలలో ఉన్న అంశాలను కూడా

(మిగతా 6లో)



జగనన్న సురక్ష కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు, విఎంసి కమిషనర్ దినకర్, ఎంఎల్ఎ విష్ణు



అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం

వైసిపి నేతల వేధింపులే కారణం

ప్రజాశక్తి - పెదపారుపూడి : వైసిపి మండల నాయకుల వేధింపులు భరించలేక ఓ అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన మండలంలోని గురువిందగుంట గ్రామంలో చోటు చేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం గ్రామంలో 20 సంవత్సరాలుగా అంగన్వాడి టీచర్‌గా పని చేస్తున్న అన్నపూర్ణను గ్రామంలోని రాజకీయ నాయకులు గత వారం రోజులుగా వేధింపులకు గురిచేస్తున్నట్లు సమాచారం. తాము చెప్పినట్లు వినకపోతే ఉద్యోగం నుండి తొలగిస్తామని, తమకు అనుకూలమైన వారిని అంగన్వాడి టీచర్‌గా ఎంపిక చేస్తామని అంగన్వాడీలలో వచ్చే పోషకాహారులు గర్భిణీలు

(మిగతా 6లో)

నేటి నుంచి శాకాంబరి ఉత్సవాలు

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం నుంచి శాకాంబరి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆషాడ మాసం మొదటి ఆదివారాన్ని పురస్కరించుకొని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని, సహదేవతలను, మరియు ఆలయాన్ని వివిధ రకాల కూరగాయలు, పండ్లు, ఆకు కూరగాయలతో అలంకరించనున్నారు.దీనికిగాను భక్తుల నుండి పెద్ద ఎత్తున సేకరించిన కూరగాయలకు ఆలయ చైర్మన్ ఇంజన్ కేశవరావు దంపతులు, పాలక మండల సభ్యులు ఆలయ వేద పండితులు, పురోహితుల ఆధ్వర్యంలో ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన మహిళ భక్తులతో పాటు, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు మరియు ఆలయ సిబ్బంది కూరగాయలను దండలుగా కడుతుండగా ఆలయ అర్చకులు అమ్మవారికి అలంకరిం చుచున్నారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి అమ్మవారు శాకంబరీగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అలాగే వాతావరణ పరిస్థితులను బట్టి అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

కంచికచర్ల ఎస్ఐ 2 గా హైమవతి



ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల ఎస్ఐ-2గా ఎం హైమవతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ స్పెషల్ బ్రాంచ్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీ పై కంచికచర్ల ఎస్ఐ-2గా ఉన్నతాధి కారులు నియమించారు. శనివారం ఆమె కంచికచర్ల పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లను మర్యాద పూర్వకంగా కలిశారు.



పాఠశాలకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : పాఠ్య పుస్తకాలతో పాటు, మహనీయుల జీవిత చరిత్రలు, విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు కూడా చదవాలని గానుగ పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రధానో పాధ్యా యులు జి.ఆదిలక్ష్మీ సూచించారు. జనవిజ్ఞానవేదిక ఆధ్వ ర్యంలో దాతలు వై.నాగేశ్వరరావు, ఎన్.అశోక్ కుమార్ ల సహకారంతో చదవటం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఐదు వేల రూపా యల విలువచేసే పుస్తకాలను శనివా రం అందజేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈసందర్భంగా జెవివికి కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్ర మంలో జెవివి జిల్లా కార్యదర్శి ఎం.రాం ప్రదీప్, మండల ప్రధానకార్యదర్శి డి.సుదర్శన్, ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్రప్రసాద్, సాంబశివ రావు, రాము, వెంకటేశ్వర్లు, రామారా వు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరుశాతం పెంచాలి

ప్రజాశక్తి కంచికచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచే విధంగా సిబ్బంది పనిచేయాలని కంచికచర్ల ఎంఈఓ బి బాలాజీ నాయక్ సూచించారు. శుక్రవారం స్థానిక ఇందిరా కాలనీ, మోడల్ కాలనీ, గొట్టుముక్కల ప్రాథమిక పాఠశాలలు ఆయన సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పరిశీలించారు. డ్రాపవుట్స్ లేకుండా చూడటం తో పాటు విద్యార్థులు హాజరు శాతం పెంచాలన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు పరిశీలించి ప్రతి పిల్లవాడికి కిట్లు అందేలా చూడాలన్నారు. నాడు నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి హాజరు రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలని మెనూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నిరసన

ప్రజాశక్తి- ఏకొండూరు : మండలంలోని కంభంపాడు సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహిం చారు. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి లొంగి రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ఆధానీకి అప్పచెప్పటానికి చూస్తోందన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన 6 వేల కోట్ల రూపాయలు భారం మోపిందన్నారు. ఈ ధర్నా లో సిపిఎం నాయ కులు ఎస్ రామకష్ణరెడ్డి, పి ఆనందరావు, ఎ. అమ్మిరెడ్డి, పి వెంకటేశ్వరావు, రాధాకష్ణ, లక్ష్మయ్య, కే రాములు, బి శ్రీను, టి గోపయ్య, బిమురళీ, గొల్లమందల తండా ప్రెసిడెంట్ డి రాముడు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి- మైలవరం :** పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు మాట్లాడుతూ విద్యుత్ బారాలు చార్జీలు తగ్గింపు పై హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి జగన్ ప్రజలను మోసం చేశారని 20 వేల కోట్ల రూపాయలకు పైగా విద్యుత్ బారాలు ప్రజల పై మోపారని, సర్దుబాటు చార్జీలు బాదుడు భరించలేని స్థాయికి చేరుకొందన్నారు. సిపిఎం పార్టీ మండల నాయకులు వజ్రాల వెంకటరెడ్డి రావూ ల సుబ్బారావు, పత్తిపాటి నాగేశ్వరరావు ,సందీపాము ఇస్సాక్, ముత్తయ్య, సుబ్బారెడ్డి ,వెంకటేశ్వరరావు, శేషయ్య పాల్గొన్నారు..




ఎ.కొండూరులో...



మైలవరంలో...

డాక్టర్లు బిసి రాయ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - తిరువూరు : డా.బి.సి రాయ్ జయంతి సందర్భంగా తిరువూరు ఆస్టర్ రమేష్ అమరావతి ఆసుపత్రిలో డాక్టర్స్ డే వేడుకలను యాజమాన్యం, వైద్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి రోగులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆసుపత్రి చైర్మన్ కోనేరు వెంకట కష్ణన్ మాట్లాడుతూ డాక్టర్స్ డే జరుపుకోవాటానికి ప్రధానకారకులై న బిధాన్ చంద్రరాయ్ (డాక్టర్ బి.సి.రా య్) ను ప్రతి యువ డాక్టర్ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమ రయోధునిగా, పశ్చిమబెంగాల్ ము ఖ్యమంత్రిగా రాయ్ తన సర్వసాన్ని సమాజ అభ్యున్నతికి హెచ్చించారన్నా రు. దాంతోపాటు ఒక డాక్టర్ గా ప్రజల కు విశేషమైన వైద్యసేవలు అందించి దే శంలోనే వైద్యవత్తి పట్ల నిబద్ధత, నిరా డంబరత, నిజాయితీగల డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. అందుకే ఆయన జయంతి రోజైన జూలై ఒకటినే వారి వర్ధంతి కూడా కావడం విశేషమన్నారు. ఈకార్యక్ర మంలో డాక్టర్లు మధుకీర్తి, మేఘన, వాసవి, కోనేరు కావ్య, రాంమోహన్, ఖలీక్, సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-తిరువూరు : ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై చేపట్టిన కార్యాచరణలో భాగంగా తిరు వూరు యుటిఎఫ్ భవనంలో శనివా రం ఫ్యాప్టో కరపత్రాన్ని యూటీఎఫ్ నాయకులు శనివారం ఆవిష్కరించా రు. ఈసందర్భంగా జిల్లా గౌరవాధ్య క్షులు మచ్చా శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా ముఖ్య మంత్రి హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయాలని, పాఠశాల విద్యారంగ సంస్కరణల పేరుతో ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని, 2 వ తేదీన బందరులో జరిగే సదస్సు కు ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకా ర్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు డి.అపర్ణ, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఇ.వి. భరతకుమారి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.వినయ్ కుమార్, ఎన్.వెంకటేశ్వర్లు, మండల సిపిఎస్ కన్వీనర్ ఎం.రవీంద్ర, మండల కార్యదర్శి ఎం.ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల మహాధర్నా గోడపత్రిక ఆవిష్కరణ



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- నందిగామ : అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 10, 11 తేదీల్లో విజయవాడ ధర్నా చౌక్ వద్ద జరిగే 36 గంటల మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ సుప్రజా, కె.గోపాల్ పిలుపునిచ్చారు. శనివారం నందిగామ సిఐటియు భవనంలో జులై 10 ,11 తేదీల్లో 36 గంటల మహాధర్నా వాల్ పోస్టర్లు ఎన్ సి హెచ్ సుప్రజ ఆవిష్కరించారు. ఈ సందరభంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హామీ ఇచ్చిన ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు పరిహారం గ్రాడ్యుటివ్ ఇవ్వాలి ఐసీడీఎస్ కు బడ్జెట్ పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలి వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ హస్సన్, సరళ,పార్వతి పాల్గొన్నారు.

4న బహిరంగ సభ గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు : పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలవరం పోరు కేక మహా పాదయాత్ర ముగింపు సందర్భంగా జూలై 4వ తేదీన విజయవాడ అలంకర్ సెంటర్ నందు జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని మండల సీఐటీయూ కార్యదర్శి దారా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రము లో శనివారం పోలవరం ముంపు బాధితుల సమస్యలు, సహాయార్థం బహిరంగ సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న మహా పాదయాత్ర కష్ణా జిల్లాలోకి ప్రవేశించిందని, జూలై 4వ తేదీన విజయవాడ అలంకర్ సెంటర్ కు చేరుకుంటుందని, మహా పాదయాత్ర ముగింపు సందర్భంగా ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు , తదితరులు పాల్గొంటారని ఈసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వివిధ రంగాల కార్మికులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



'అమ్మఒడి' పేద విద్యార్థుల చదువుకు భరోసా

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : చదువుకు పేదరికం అడ్డు కాకూడదని, బడిబయట ఏ ఒక్క చిన్నారి ఉండకూడదనే గొప్ప లక్ష్యంతో పిలల్ని బడికి పంపే ప్రతి పేదతల్లికి అమ్మఒడి పథకంలో ఏటా రూ.15 వేల చొప్పున ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను పేర్కొన్నారు. జగనన్న అమ్మఒడి పథకాన్ని ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు కూడా అందజేస్తున్న సందర్భంగా జగ్గయ్యపేట డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ శనివారం సామినేని ఉదయభానుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎస్టీ విభాగం అధ్యక్షులు బాద్దు నాయక్, జగ్గయ్యపేట డివిజన్ అధ్యక్షులు కొమరగిరి భరద్వాజ్, గౌరవ అధ్యక్షులు బొల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' అర్హులకు మేలు

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామ సచివాలయం వద్ద శనివారం నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంప్ లో జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్, ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న పాల్గొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హత ఉండి వివిధ కారణాలతో లబ్ది చేకూరని వారు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా నిర్వహించే క్యాంపులలో వారికి అవసరమైన దవ పత్రాలను పొందవచ్చునన్నారు. డిఆర్డిఎ పిడి కె. శ్రీనివాస్, తుమ్మలపాలెం గ్రామ సర్పంచ్ బొమ్ము వెంకట రమణ, గ్రామ పార్టీ కన్వీనర్ చిట్టి బాబు, తహశీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-వత్సవాయి :** మండలంలోని భీమవరం గ్రామంలో గ్రామ సచివా లయం 1 ,2 జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను మాట్లాడుతూ వివిధ రకాల సర్టిఫికెట్లు పొందన వారికి లబ్ధి చేకూర్చే విధంగా ఈ అవకాశాన్ని కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** రెడ్డిగూడెం మండల సచివాలయం - 1 పరిధిలోని జగనన్న సురక్ష కార్యక్రమం ఎంపీడీఓ విష్ణు ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రుక్మదయ్య, మండల జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి, ఎంపీపీ రామినేని దేవి ప్రవీణ్యవీర స్వామినాయుడు, సర్పంచ్ మల్లాది రాణి, మండల సచివా లయాల కన్వీనర్ ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి, ఎంపీ టీసీ సభ్యులు కుప్పిరెడ్డి వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం

జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు కృష్ణాజిల్లా వ్యాప్తంగా శనివారంనాడు ఘనంగా జరిగాయి. పలు చోట్ల వైద్యులను అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులకు సన్మానం జరిగింది. లయన్స్ సీనియర్ సభ్యులు డాక్టర్ ఉప్పలపాటి వేణుగోపాలరావు, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ దుక్కిపాటి మోహన్, పీహెచ్సి వైద్యులు డాక్టర్ గోపాల్ నాయక్, డాక్టర్ యశస్వినిలను ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొర్రా నాగేశ్వరరావు, పి డి జి వైపిసి ప్రసాద్, కార్యదర్శి చలసాని శ్రీధర్, కోశాధికారి మేరుగు పెరుమాళ్ళు, ఆర్సిపిఎన్ విజయ్ బాబు, సభ్యులు ఎస్.పరంధామయ్య, జంగం మోహనరావు, సింగంశెట్టి ఆదినారాయణ, పి.చిట్టిబాబు పాల్గొన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు కొల్లిపర అనసూయ, సభ్యులు పాల్గొన్నారు. **మచిలీపట్నం అర్బన్ :** వైద్యం ఖరీదు కావటం, డాక్టరు అందని ఎత్తులో ఉండటం పట్ల అభ్యంతరాలు ఉన్నా, వైద్యులు తమ అంతరాత్మ ఎదుట రోగి పక్షానే ఉంటారని ఐఆర్ సిఎస్ ఛైర్మన్ తోట ఎస్ ఎస్ బాలాజీ పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం శాఖ కార్యాలయంలో డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.హనుమంతయ్య, ఎంసీ మెంబర్ డాక్టర్ తోట వీరేంద్రనాథ్‌లను సత్కరించారు. సెక్రటరీ శంకర్ నాథ్, ట్రెజరర్ కొండపల్లి రాంబాలాజీ, ఎంసీ మెంబర్స్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు, శ్రీమతి లక్ష్మీ దుర్గ, ఐఆర్ సిఎస్ సభ్యులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు. **ఘంటసాల :** ఘంటసాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ వేమూరి ప్రమోద్ అందిస్తున్న విశేష సేవలకుగాను, గ్రామానికి చెందిన ప్రముఖ ఎన్ఆర్ఐ, ప్రొఫెసర్ మూల్పూరి వెంకటరావు (యుఎస్ఎ), జెడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ ఘనంగా సన్మానించారు. పిహెచ్ సి ఫార్మాసిస్టు జి.కృష్ణ, వేమూరి రాధాకృష్ణ, బండి అర్జునరావు, యార్ల శ్రీకాంత్, వేమూరి శివరామకృష్ణ (అడితి), దోనేపూడి రమేష్, హాస్పిటల్ స్టాఫ్ పాల్గొన్నారు. **గన్నవరం :** వాకర్స్ అసోసియేషన్ గన్నవరం జడ్పీ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్‌లో గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్స్ సారమ్మ, డిసిహెచ్ డాక్టర్ శ్రీదేవి, డి జి ఓ డాక్టర్ రేచల్ రాణి, ఎండి డాక్టర్ ప్రియ, ఎం ఎస్ జనరల్ సర్జన్ డాక్టర్ క్రాంతి, ఎంబిబిఎస్, బి వి ఆర్ డెంటల్ కేర్ డాక్టర్ దినేష్, డాక్టర్ సుష్మలను ఘనంగా సత్కరించారు. గవర్నమెంట్ హాస్పటల్ ఇన్‌ఛార్జి మన్నె సుందరరావును సత్కరించారు. **ఉయ్యూరు :** అడుసుమిల్లి గోపాల కృష్ణయ్య, చెఱకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉయ్యూరు రోటరీ క్లబ్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు సంయుక్తంగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ప్రముఖ కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ఎ.అనన్య, ప్రముఖ దంత వైద్యురాలు డాక్టర్ ఎస్.సరిత, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ డి.రవికుమార్ విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. రోటరీ క్లబ్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వారు వైద్యులను ఘనంగా సత్కరించారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సిహెచ్ టి.వెంకటేశ్వరావు, కళాశాల ప్రత్యేక అధికారి కె.సత్య నారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీరామ్, జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి. వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారులు కె.శేఖర్‌బాబు, ఎండి నూర్ పర్యవేక్షించారు. అధ్యాపకులు ఆర్వి శివరావ్, వి.గోపీచంద్ పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్ (గన్నవరం)** : హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులను ఘనంగా సత్కరించారు. ప్రముఖ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ వాహిని, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ పూషడపు శ్రీకాంత్‌లను లయన్స్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అధ్యక్షుడు చలసాని వెంకటేశ్వరరావు, కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గ్లోబల్ అధ్యక్షుడు కనిగంటి రంగారావు, రీజనల్ చైర్మన్ నందిగం స్వామి, రీజనల్ కార్యదర్శి అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, జోన్ చైర్మన్ అట్లూరి శ్రీనివాస్, కార్యదర్శి అక్కినేని రాఘవేంద్రరావు, కోశాధికారి కళ్లేపల్లి నారాయణరావు, శివరామకృష్ణ, గుమ్మడి శేషగిరి, పూర్ణచంద్రరావు, సుబ్బారావు, మత్తి రాంబాబు, నాగరాజు, కొండలరావు,యలమంచిలి శ్రీరామచంద్రమూర్తి పాల్గొన్నారు.

గన్నవరం : ఏస్సీ. బాలుర హాస్టల్‌లో గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనం గా నిర్వహించారు. డాక్టర్ చిప్పాడ చంద్రశేఖరరావు అధ్యక్షత వహించారు. అసోసియేషన్ కార్యదర్శి డి.విక్టర్ బాబు ఆహుతులను ఆహ్వానించారు. డాక్టర్ కె.సంపత్ కుమార్‌రాజు(డెంటల్ సర్జన్), డాక్టర్ కె.శ్రావ్య చందన, (డెంటల్) డాక్టర్ ఎం.దీపిక (డెంటల్) డాక్టర్లను గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ చిప్పాడ చంద్రశేఖరరావు సన్మానించారు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, హాస్టల్ వార్డెన్ ప్రకాష్ విద్యార్థులు రాత్రి సమయంలో చదువుకోటానికి 10 ట్యూబు లైట్ సెట్స్, వైర్ కావాలని కోరగా అసోసియేషన్ అధ్యక్షులు వెంటనే స్పందించి తగు ఏర్పాటుకు అంగీకరించారు ఈ కార్యక్రమములో వాకర్స్ మిత్రులు పాల్గొన్నారు. **పెనమలూరు :** కంకిపాడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్. పానకాలరావు, డాక్టర్ భవాని, డాక్టర్ రమ్యలను కంకిపాడు చిన్మయి హాస్పిటల్‌లో సత్కరించారు. ముఖ్యఅతిథిగా గవర్నమెంట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సంజయ్‌ను లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కె.మల్లేశ్వరరావు, సెక్రటరీ సోమశంకర్‌రావు, నాంచారయ్య, చిరంజీవి, శివశంకరరావు, భారతి పార్వతేశ్వరరావు, గోవిందరావు జీలకృష్ణ, తేజ, అనీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



హనుమాన్‌జంక్షన్‌లో



గుడ్లవల్లేరులో



మచిలీపట్నంలో



ఉయ్యూరులో



ఘంటసాలలో



కంకిపాడులో

కంకిపాడులో

కాళిదాసుకు ఘన నివాళి

గుడివాడ : తాను నమ్మిన సోషలిజం సాధన కోసం చివరి కంటూ పనిచేసిన నాయకుడు లంకా కాళిదాసు అని సిపిఎం కృష్ణాజిల్లా క్యార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు అన్నారు. శనివారం పెద్ద కాలువ సమీపంలోని ఆర్యవైశ్య సత్రంలో లంకా కాళిదాసు సంతాప సభ జరిగింది. కాళిదాసు చిత్రపటానికి ఆర్.రఘు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళిదాసు స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్‌సిపి రెడ్డి, తెలుగు రైతు నాయకుడు చల్లగుళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు, నాయకులు గాంధీ, సిఐటియు కార్యదర్శి టి.లక్ష్మణారావు, లంకా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్.రఘు

పోలీసు అధికారులకు ఘనసన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి

వ్యవసాయానికి ఎంతో ఉపయోగపడే మోటార్ల చోరీలతో ఆందోళనకు గురవుతున్న రైతులకు భరోసానిస్తూ చోరీ కేసులను చేధించి 72 మోటార్ల రికవరీని సాధించిన చల్లపల్లి పోలీసు అధికారులను రైతులు ఘనంగా సన్మానించుకున్నారు. వక్కలగడ్డ సొసైటీ ఆవరణలో చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన పలు గ్రామాల రైతు పెద్దలు, రైతులు సమావేశమై చల్లపల్లి సీఐ బి.భీమేశ్వర రవికుమార్, ఎస్ఐ సిహెచ్. చిన్నబాబు, పోలీసు సిబ్బందిని ఘనంగా సత్కరించారు. మోటార్ల చోరీలతో ఆందోళన చెందుతున్న రైతుల కళ్లల్లో సంతోషం తీసుకువచ్చారనీ, కేసు చేధించిన చల్లపల్లి ఎస్ఐచిన్నబాబును అభినందించారు.సొసైటీ ఛైర్ పర్సన్ హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ లు వల్లూరు ఉమా, యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్, గుత్తికొండ రాము, నాయకులు వేమూరి రత్నగిరి, అట్లూరి వెంకటేశ్వరరావు, హనుమానుల సాయిబాబు, నిమ్మగడ్డ మధు, మల్లిపెద్ది బోసు, దాసీ సీతారామరాజు, ఓగిరాల నాగమల్లేశ్వరరావు, మల్లిపెద్ది రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోపై అవగాహన

ప్రజాశక్తి-పెదపారుపూడి

టిడిపి అధినేత తాజాగా రూపొందించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. పెదపారుపూడి గ్రామ సర్పంచ్ సప్పిడి సమీరా కిషోర్ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మినీ మ్యానిఫెస్టో గురించి శనివారం వివరించారు. టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, చప్పిడి కిషోర్, మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి, నత్తా వాణి మండల, గ్రామ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బట్టు ట్రస్ట్ సేవలు అభినందనీయం

జస్టిస్ రావు రఘునందన్‌రావు

ప్రజాశక్తి-గుడివాడ

విద్యాభివృద్ధిలో బట్టు ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు కొనియాడారు. శనివారం స్థానిక ఐఎంఎ హాలుకు ఎదురుగా ఉన్న గంగా గ్రాండియర్ ఫంక్షన్ హాలులో బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ-2023 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ



కనబర్చిన విద్యార్థులకు బట్టు మనోరంజితం మెమోరియల్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి రావు రఘునందన్‌రావు మాట్లాడారు. 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ.15వేలు, ఒక్కరికి రూ.10వేలు, రూ.7000 చొప్పున నలుగురికి అందజేశారు. 17 గురికి రూ.3000 ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులను ప్రతిభవంతులగా తీర్చిదిద్దిన పురపాలక సంఘం ఉన్నత పాఠశాలకు చెందిన 8మంది ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్పి. పి.జాషువా, జస్టిస్ రఘునందనరావు సతీమణి రజిత, ఐఏఎస్ అధికారి బట్టు అంబేద్కర్, ట్రస్టు చైర్మన్ బట్టు పద్మకుమారి, సభ్యులు బట్టు ప్రసన్నకుమారి, బట్టు ప్రశాంతి, బట్టు విజయలక్ష్మి, గుత్తికొండ శ్రీరాజబాబు, గంటా రమేష్ మనోహర్, పి.వి.సత్యనారాయణ, జక్కుల విజయశేఖర్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కొల్లూరి సురేష్ (43) గుండెపోటు రావడంతో ఆకస్మికంగా మతి చెందారు. చల్లపల్లి మండలం వక్కలగడ్డ గ్రామానికి చెందిన సురేష్ ఇటీవల బదిలీల్లో భాగంగా నాగాయలంక మండలం గణపేశ్వరం నుంచి ఘంటసాల జడ్పీ హైస్కూల్లో లెక్కలు మాస్టారుగా విధులు నిర్వహిస్తున్నారు. శనివారం విధులకు హాజరైన సురేష్ గుండెపోటు రావడంతో సహోపాధ్యాయులు ఘంటసాల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం 108 ద్వారా చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు మృతి చెందినట్లు తెలిపారు. ఆయన సతీమణి వక్కలగడ్డ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టి.కల్పలతారెడ్డి తీవ్ర సంతాపం తెలిపారు. చల్లపల్లి ఎంఈఓ పరిశే వెంకటేశ్వరరావు, బిటిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కైతేపల్లి దాస్,పిఆర్టియు రాష్ట్ర నేత దేవరపల్లి సురేష్ బాబు, కొండవీటి నాగరాజు, బి. మల్లేశ్వరరావు, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది అనిల్ కుమార్,సాయికుమార్ తదితరులు ఉన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి : సింహాద్రి

ప్రజాశక్తి-చల్లపల్లి

అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తానని అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు హామీ ఇచ్చారు. చల్లపల్లి గ్రామ సచివాలయం-1లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఉచిత సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకున్న వారికి సర్టిఫికెట్లు అందచేశారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో గంజి శ్రీనివాస్, తహశీల్దార్ కె.విజయ్ కుమార్, ఈవో పి ఆర్ డి బి అశోక్ కుమార్, సర్పంచ్ పైడిపాల కృష్ణకుమారి, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకానాథ్, సీనియర్ నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, సచివాలయం మండల కన్వీనర్ యడ్ల జగదీష్, చల్లపల్లి పిఎస్సి చైర్ పర్సన్ పాగోలు నాగ పోతు రామారావు(ఫణి) పాల్గొన్నారు. మండల పరిధిలోని కొత్త మాచర్ల సచివాలయంలో ఎంపీడీవో చినరాట్నాలు ప్రారంభించారు. లబ్ధిదారులకు పత్రాల ధ్రువపత్రాలు అందజేశారు. సర్పంచ్ కల్లేపల్లి లక్ష్మీ నాంచారమ్మ, ఎంపీటీసీ తమ్ము మనోజ్, డిటి కుమార్, ఆర్ఐ కిరణ్, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు


మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

'ప్రజాశక్తి' ఉచిత వైద్య శిబిరానికి

విశేష స్పందన


డి.వి.కృష్ణ


డాక్టర్ జి.సమరం


తుమ్మల రాజేశ్వరరావు


కె.గడ్డెన్న


మాకినేని కిరణ్


ఎంబి నాథన్

ఆహారపు అలవాట్లలో మార్పుతోనే అనారోగ్యాలు

ప్రజాశక్తి ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎన్‌టిర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

వైద్య రంగ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి – విజయవాడ

శాస్త్ర, సాంకేతికాభివృద్ధి వేగంగా అభివృద్ధి చెంది వైద్యం రంగం అనేక మార్పులు జరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చినా ఆహారపు అలవాట్లలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా వారు వివిధ రకాల జబ్బుల బారిన పడుతున్నారని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ప్రజాశక్తి దినపత్రిక ఆధ్వర్యంలో విజయవాడ సింగ్‌నగర్ 58వ డివిజన్ షాదీఖానాలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని, మందుల కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం భారతరత్న, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బిందాన్ చంద్ర రాయ్ (బిసి రాయ్) చిత్ర పటానికి కలెక్టర్ డిల్లీరావు, ప్రజాశక్తి పూర్వ చైర్మన్ కొరటాల సత్యనారాయణ చిత్రపటానికి ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ మాకినేని కిరణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ప్రజాశక్తి ప్రచురించిన వైద్య రంగ ప్రత్యేక సంచికను కలెక్టర్ ఆవిష్కరించారు. ఆయనకు ఐఎంఎ మాజీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం సహకరించారు. వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ప్రజాశక్తికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వైద్యులను, ఉచిత వైద్య శిబిరానికి సహకరించిన వారిని కలెక్టర్ డిల్లీరావు, ప్రముఖ వైద్యులు జి.సమరం సన్మానించారు.

ఈ సందర్భంగా ప్రజాశక్తి ఉమ్మడి కృష్ణాజిల్లా కన్వీనర్ ఎం.బి.నాథన్ అధ్యక్షతన జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని వ్యవసాయ కార్మికులు, రైతులు, ఇతర కష్టజీవుల సమస్యలనే ప్రధాన అజెండగా చేసుకొని ప్రజాశక్తి సాగుతోందన్నారు. ఐఎంఎ పూర్వ జాతీయ అధ్యక్షులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి సమరం మాట్లాడుతూ విద్యా, వైద్యరంగానికి అత్యధికంగా బడ్జెట్ కేటాయింపు చేస్తూ కేరళ రాష్ట్ర దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆరాష్ట్రంలో డాక్టర్ల సంఖ్య కూడా సగటున అత్యధికంగా ఉందన్నారు. ప్రభుత్వాలు వైద్యరంగానికి తక్కువ ఖర్చు చేస్తున్నందున ఆ ప్రభావం ప్రతి కుటుంబంపై పడుతూ సగటున వారి ఆదాయాల్లో 20 శాతం వైద్యానికి ఖర్చు చేయాల్సి వస్తోందని వివరించారు. గుండె జబ్బు, కేన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడిన పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల్లో డబ్బులు భరించలేక 70 శాతం మంది మృత్యువాత పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రతి అక్షరం ప్రజలపక్షం' నినాదాన్ని నిజం చేస్తూ కార్మిక, కర్షక, ఉద్యోగ పోరాటాలనే ఇతివృత్తంగా తీసుకొని ఒక సామాజిక స్పృహతో ప్రజాశక్తి ముందుకు సాగుతోందని అభినందించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలు సామాన్యులకు దూరమవుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. వైద్య విద్య దగ్గర నుంచి పరికరాలు, ఇతర అవసరాలకు ప్రభుత్వాలు మరింత రాయితీలు కల్పిస్తే అందరికీ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ మాకినేని కిరణ్, ఎబిసి డయోగ్నోస్టిక్ సెంటర్ చైర్మన్ తుమ్మల రాజేశ్వరరావు, సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, ప్రజాశక్తి అసిస్టెంట్ ఎడిటర్ కె.గడ్డెన్న మాట్లాడారు. ముందుగా ప్రజాశక్తి విలేకరి పి.వెంకటేశ్వరరావు అతిధులను వేదికమీదకు ఆహ్వానించగా, విజయవాడ డివిజన్ ఎడివిటి ఇన్చార్జి చుక్కా శ్రీకాంత్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది డి.యోహాను, సిహెచ్.కృష్ణ ప్రసాద్, ఎస్.రమణారావు, టి.నరేష్, వి.హెచ్.రాజు, యువి.ఫణికుమార్, స్వామి తదితరులు పాల్గొన్నారు.


బిసి రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ డిల్లీరావు


కొరటాల సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డాక్టర్ మాకినేని కిరణ్


మందుల కౌంటర్ ప్రారంభోత్సవంలో కలెక్టర్ డిల్లీరావు, పాపులర్ షూమార్ట్ అధినేత చుక్కపల్లి సాత్విక్, సమరం



వైద్యులకు సన్మానం

















































ప్రజా కోర్టులో శిక్ష తప్పదు



● సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ● కృష్ణా జిల్లాలోకి పోలవరం పోరు కేక మహా పాదయాత్ర ● బొమ్ములూరు వద్ద ఘన స్వాగతం

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి, గన్నవరం

పోలవరం నిర్వాసితులను నిర్లక్ష్యంగా వదిలేసి పాలకులకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హెచ్చరించారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ వి.శ్రీనివాసరావు నేతత్వంలో చేపట్టిన పోలవరం నిర్వాసితుల పోరుకేక మహా పాదయాత్ర కృష్ణాజిల్లాలోకి ప్రవేశించింది. 12వ రోజుకు చేరుకున్న పాదయాత్ర శనివారం సాయంత్రం ఏలూరు జిల్లా కలపర్రు టోల్‌గేట్ మీదుగా కష్ణాజిల్లాలోకి ప్రవేశించింది. ఈ మహా పాదయాత్రకు కష్ణాజిల్లా బాపులపాడు మండలం బొమ్ములూరు వద్ద సిపిఎం శ్రేణులు, రైతులు, ప్రజా సంఘాల నేతలు ఎదురేగి పెద్దఎత్తున స్వాగతం పలికారు. బొమ్ము లూరులో రైతులు, గ్రామస్తులు ఈ యాత్ర బందానికి మజ్జిగ, అల్పాహారం అందించారు. అక్కడ నుండి యాత్ర 5 కిలో మీటర్ల సాగి హనుమాన్ జంక్షన్‌కు చేరింది. యాత్ర పొడువునా పాదయాత్ర బృందంపై పూల వర్షం కురిపించారు. ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, చౌటపల్లి రవి, టివి.లక్ష్మణ స్వామి, కళ్లం.వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఆర్‌సిపి.రెడ్డి, బాపులపాడు మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు జుజ్జువరపు ఏసుపాదం, నల్లి ఆంజనేయులు, తోట సాంబశివరావు, అబ్దుల్ భారీ, రాజనాల సురేష్ తరితరులు ఈ యాత్రకు స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఈ యాత్ర 295 కిలో మీటర్లు పూర్తి చేసుకుంది. అనంతరం హనుమాన్ జంక్షన్ సెంటర్లో సిపిఎం బాపులపాడు మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ హనుమాన్ జంక్షన్లో ఎక్కడ రోడ్డు విస్తరిస్తే అక్కడ అటు ఇటు షాపులు తొలగిస్తే వాటి యజమానులకు గుండె కోసినంత కష్టంగా ఉంటుందన్నారున. న్యాయం కోసం ఎంతమంది ఎన్ని విధాలుగా పోరాడారో తెలుసన్నారు. కోర్టులకు ఎక్కిన వాళ్ళు ఉండొచ్చనన్నారు. ఆ బాధ అనుభవించిన వారికే తెలుస్తుందన్నారు. నిర్వాసితుల గోడు పట్టని పాలకులకు ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. చట్టబద్ధంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు కోసం ఏవరు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారో వారి కష్టాలను ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. ప్రజలంతా పోలవరం నిర్వాసితుల పోరటానికి అండగా ఉండాలన్నారు.

నిర్వాసితులను గాలికొదిలేసిన ప్రభుత్వం

ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

పోలవరం ప్రాజెక్టు రాష్ట్రాభివృద్ధికి జీవనాడి వంటిదని పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగాలని ఎప్పటినుంచో రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. దీని నిర్మాణం పూర్తయితే ఏడు లక్షలు ఎకరాలకుపైగా సాగునీరు, 900 గ్రామాలకు తాగునీరు అందుతాయన్నారు. 960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందన్నారు. కష్ణానదికి 80 టిఎంసిల నీరు సరఫరా జరుగుతుందన్నారు. కానీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితుల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ప్రపంచంలో ఎక్కడైనా పెద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు బాధితులకు పునరావాసం కల్పించిన తర్వాతే ప్రాజెక్ట్ నిర్మాణం చేపడతారని, కానీ మన దేశంలో అలా జరగటం లేదన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.55 వేల కోట్లు అంచనా వేస్తే ఇందులో 33 వేల కోట్లు ఆర్‌ఆర్‌ఆర్ ప్యాకేజికి ఖర్చు చేయాల్సిఉందన్నారు. కానీ ఇప్పటికి కేవలం మూడు నాలుగు వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారన్నారు. పరిహారం చెల్లింపు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోషులుగా ఉన్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కాల్వ నిర్మాణ సమయంలో రైతుల పక్షాన నిలబడ్డాం

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు

సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు మాట్లాడుతూ పోలవరం కాల్వ నిర్మాణంలో భూములు పోగొట్టుకున్న రైతుల పక్షాన తమ పార్టీ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. గన్నవరం నియోజకవర్గం మీదుగా పోలవరం కాల్వ వెళుతోందన్నారు. పోలవరం కాల్వ తవ్వుతున్న సమయంలో గన్నవరం మండలంలో రూ.60 వేల చొప్పున నష్టపరిహారం ఇస్తామని చెప్పారని, కానీ తమ పార్టీ అండతో రైతులు పోరాడి లక్ష రూపాయల వరకూ పరిహారం సాధించుకున్నారని చెప్పారు. రెండోసారి రూ.30 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు పోరాడి సాధించుకున్నారని తెలిపారు. అలాగే ఇదే ప్రాంతంలో పరిశ్రమల పేరుతో గత 56 ఏళ్లుగా పేదల సాగు చేసుకుంటున్న 1150 ఎకరాలను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తే పోరాటం చేశామని తెలిపారు. పోలవరం నిర్వాసితులు చేస్తున్న పోరాటం న్యాయమైందని, కష్ణాజిల్లా నుంచి ఆ పోరాటానికి పూర్తి మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగమణి మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల సమస్యలు ప్రభుత్వానికి పట్టడంలేదని, గిరిజనులే కదా ఏమీ చేయలేరని అనుకోవద్దని, పోరాటానికి దిగితే అల్లూరి సీతారామరాజు వారసులుగా తిరగబడతారని హెచ్చరించారు. ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహ పూరితంగా సాగిన పాదయాత్ర

మహా పాదయాత్ర కృష్ణాజిల్లాలో ఉత్సాహ పూరిత వాతావరణంలో సాగింది. రెడ్ షర్ట్ వాలంటీర్లు క్రమశిక్షణతో ముందుకు సాగారు. రైతులు, కార్మికులు ప్రజలు పెద్దఎత్తున పాదయాత్ర నాయకులకు స్వాగతం పలికారు. జంక్షన్ సెంటర్లో అరగంట సేపు గిరిజనులు నృత్యాలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. నాలుగు జిల్లాల్లో యాత్ర సాగుతోంది. ఇప్పటి వరకు సుమారు 170 గ్రామాలను సిపిఎం బృందం సందర్శించింది. 325 మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు 12 రోజుల నుండి యాత్రలో భాగంగా ముందుకు సాగుతున్నారు. వీరిలో అత్యధికులు 25 ఏళ్లలోపు యువకులే ఉన్నారు.

నేడు తేలప్రోలుకు పాదయాత్ర రాక

పోలవరం పోరు కేక పాదయాత్ర ఆదివారం ఉదయం 11.30 గంటలకు తేలప్రోలు వద్ద ఉంగుటూరు మండలంలోకి ప్రవేశిస్తుంది. యాత్రకు తేలప్రోలులో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేశారు. అక్కడ భోజన విరామం తర్వాత పాదయాత్ర కొనసాగుతుంది. సాయంత్రం 6 గంటలకు గన్నవరం చేరుతుంది. ఈ సందర్భంగా మూడు బొమ్మల సెంటర్లో బహిరంగ సభ జరుగుతుంది.





పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న నరసింహారావు, రఘు తదితరులు



మాట్లాడుతున్న ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు



కె.ఉమామహేశ్వరరావు, వై.నరసింహారావు



యాత్రకు స్వాగతం పలుకుతున్న కెఎస్ లక్ష్మణరావు



గేయాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారులు



బేతా శ్రీనివాసరావు, నాగమణి





రోడ్డుపై కూర్చొని దాహార్తిని తీర్చుకుంటున్న నాయకులు





సభకు హాజరైన నాయకులు,కార్యకర్తలు



ర్యాలీగా వస్తున్న నాయకులు



జాతీయ రహదారిపై ర్యాలీగా వస్తూ....




మొదటి పేజీ తరువాయి

జగనన్న సురక్ష ద్వారా ధృవపత్రాలు పొందండి

పరిగణంలోకి తీసుకుంటున్నారన్నారు. మండల స్థాయి టీమ్‌లు సందర్శన రోజున హెల్ప్ డెస్క్‌లు కూడా ఏర్పాటు చేశామన్నారు. మహిళా పోలీస్ హెల్ప్ డెస్క్‌ను రిజిస్ట్రేషన్ డెస్క్‌ను సంక్షేమ మరియు విద్య సహాయకులు వెరిఫికేషన్ డెస్క్‌ను పంచాయతీ కార్యదర్శి లేదా గ్రామ రెవెన్యూ అధికారి నిర్వహిస్తున్నారని సర్వీస్ రిక్వస్ట్ డెస్క్‌ను డిజిటల్ సహాయకులు జెకెసి డెస్క్‌ను ఇతర సచివాలయ సిబ్బందితో నిర్వహిస్తున్నారన్నారు. 57వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన శిభిరంలో 1,055 సర్టిఫికేట్లను పంపిణీ చేశారన్నారు. వాలంటీర్లు సేకరించిన సమస్యలతో పాటు తక్షణ పరిష్కారానికి శిభిరాలకు వచ్చి సమస్యను శిభిరాల వద్ద అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వారి సమస్యలను కూడా అప్పటికప్పుడు పరిష్కారిస్తారన్నారు. నవరత్నాలలోని పథకాలు పెన్షన్లు వివిధ సంక్షేమ పథకాలు ఆధార్ మొబైల్ లీక్ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సమస్యలను పదర్శించేందుకు ఆధార్‌కు మొబైల్ లిక్ వంటి అవసరాలకు శిభిరాల వద్ద ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కిట్ల ఏర్పాటు చేయడం వలన ఈ ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు ప్రతీ ఒక్కరికి అందజేయడంలో అర్హత ఉన్నవారుకూడా కొన్ని సంకేతిక కారణాల వలన మరి ఏ ఇతర కారణాల వలన పథకం లబ్ది అందని వారిని గుర్తించి సచివాలయల వద్ద ఏర్పాటు చేసిన శిభిరాల వద్ద లబ్దిని అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు మున్సిపాలిటి పరిధిలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించి అర్హులైన వారికి ఉచితంగా దృవ పత్రాలు అందజేస్తున్నారన్నారు. ప్లానింగ్‌బోర్డు వైస్ చైర్మన్ శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా అధికారులు ప్రజా అవసరాలు తీర్చుడానికి ప్రజలకు అందుబాటులోని సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన శిభిరాలు సేవలను సద్వినియోగం చేసుకుని సంక్షేమ పథకాల అమలులో సంకేతిక పరమైన ఇబ్బందులు కాని ఇతర కారణాల వలన లబ్ది చేకూరని వారు అదేవిధంగా సర్టిఫికేట్లు పొందటానికి ఈ శిభిరాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం శిభిరాల ద్వారా అందజేస్తున్న సర్టిఫికేట్లను జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు, శాసనసభ్యులు మల్లాదివిష్ణువర్ధన్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్‌లు అందజేశారు.

అంగన్వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం

బాలింతలకు ఇవ్వటం లేదని అల్లరి చేస్తామంటూ బెదిరింపులకు గురిచేశారు. దీంతో వేధింపులు భరించలేక సూసైడ్ నోట్ లో ముగ్గురు నాయకుల పేర్లు రాసి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. తన చావుకు ముగ్గురే కారణమని ఆ సూసైడ్ నోట్‌లో రాసినట్లు సమాచారం.



ప్రస్తుతం అంగన్వాడీ టీచర్ గుడివాడ ఏరియా ప్రభుత్వ హాస్పటల్లో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిసింది. ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

ఎంఎల్‌ఎ అండతోనే ఎంపిటిసి కీచకత్వం : టిడిపి

నియోజకవర్గంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అండతో కీచకులు పేట్రేగిపోతున్నారని, ఎమ్మెల్యే ప్రోత్సాహంతో ఎంపీటీసీ వేమూరి మోహన్ అరాచకాలు పెచ్చుమీరుతున్నాయి, ఎంపీటీసీ మోహన్ వేధింపులు భరించలేక అంగన్‌వాడీ టీచర్ ఆత్మహత్యాయత్నం చేసిందని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా అన్నారు. అంగన్వాడీ కార్యకర్త అన్నపూర్ణమ్మను ఆయనతోపాటు మాజీ ఎంఎల్‌ఎ రావి వెంకటేశ్వరరావు పరామర్శించారు. రాజీనామా పేరుతో ఒత్తిడి చేయడం, ఆమె కుమార్తెలపై లైంగిక వేదింపులు భరించలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి ఎమ్మెల్యేనే ప్రధాన కారణమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. కైలే అనిల్ కుమార్, ఎంపీటీసీ మోహన్‌పై తక్షణమే చర్యలు తీసుకోకుంటే మహిళలే వైసీపీ నాయకులను తరిమికొట్టే పరిస్థితిని వస్తుందన్నారు.

ప్రధాని మోడీకి పెన్షనర్ల పోస్టుకార్డులు

ప్రజాశక్తి - విజయవాడ : ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం ఉయ్యూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడీకి ఇపిఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ డిఆర్‌తో కూడిన కనీస పెన్షన్ రూ.9 వేలు, అందరికీ హయ్యర్ ఆప్షన్/పెన్షన్ వర్తింప చేయాలనీ తదితర డిమాండ్లతో పోస్ట్ కార్డు ఉద్యమం నిర్వహించారు. దీనిలో భాగంగా 300 ఉత్తరాలు సేకరించి పోస్ట్ చేశారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ఎ.శాస్త్రి, కష్ణాజిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, ఉయ్యూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పి.ధనుంజయ రావు, ఎంఎంవి.ప్రసాదరావు



తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాలి

కృష్ణాజిల్లా జెసి అపరాజిత సింగ్

ప్రజాశక్తి - చల్లపల్లి : ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలందించి ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెంచాలని కష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ వైద్యులకు సూచించారు. శనివారం చల్లపల్లిలో సామూహిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని వసతులను ఆమె క్షుణంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి అక్కడి వైద్య సేవలపై ఆరా తీశారు. నిరంతరం వైద్యసేవలు అందుతున్నాయని లేదా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణీల వివరాలను ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేసిన కేసుల్లో సాధారణ ప్రసవాల వివరాలను, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్ ను పరిశీలించి మందుల రికార్డులను పరిశీలించారు. అలాగే అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. గత రెండు సంవత్సరాలుగా ఈ ఆసుపత్రిలో డెలివరీ కేసులు నమోదు కాకపోవడంపై జాయింట్ కలెక్టర్ ఆరా తీశారు.



జనరల్ సర్జన్ ఎందుకు ఇక్కడ నియమించబడలేదు అని జాయింట్ కలెక్టర్ అడిగారు. డెలివరీ కేసులు మెడికల్ ఆఫీసర్ చూడరా అని ఒక వైద్యురాలిని జేసి ప్రశ్నించగా, ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేదని అన్నారు. అందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ తాను ఎంబిబిఎస్ చదువుకున్న డాక్టర్ ను అని మెడికల్ ఆఫీసర్లు ప్రసవాలు చేయవచ్చని జవాబు ఇచ్చారు. ఆసుపత్రి నుంచి డ్రైనేజీ సౌకర్యం ఎందుకు సరిగా పనిచేయడం లేదని ప్రశ్నించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో మచిలీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి ఐ. కిషోర్, చల్లపల్లి తహసిల్దార్ కే. గోపాలకష్ణ, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ సుమా చౌదరి, డాక్టర్ ఉమా, డాక్టర్ మహేష్, నర్సింగ్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి పున:జన్మ ప్రసాధించే వైద్యుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీ రావు నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో పలువురు వైద్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రముఖ వైద్యులు, స్వాతంత్ర్య సమరయోధులు, భారత రత్న డా. బిధాన్ చంద్రరాయ్ ఆరోగ్య రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన జన్మదినం రోజున ప్రతీ సంవత్సరం జూలై 1వ తేదిన జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి సరైన సమయంలో వైద్య చికిత్స అందించి వారి ప్రాణాలను కాపాడి, ఆ కుటుంబాలలో ఆనందాన్ని నింపుతున్న ప్రతి వైద్యుడు ప్రత్యక్ష దైవంతో సమానమన్నారు. వైద్యులు విద్యార్థి దశ నుండే వైద్యమే శ్వాసగా గడుపుతారని రోగులకు ఎటువంటి వైద్యం అందించాలనే ఆలోచనతోనే ఉంటారన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ వారు ఎంచుకున్న వత్తి లో విధులు నిర్వర్తించేందుకు నిర్దిష్టమైన సమయం



ఉంటుందని, వైద్యులకు మాత్రం అలాంటి వెసులుబాటు ఉండదన్నారు. రోగి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు ఇరవైనాలుగు గంటలూ సేవలు అందించేదుకు సిద్ధంగా ఉంటారన్నారు. వైద్యులు తన కుటుంబంలో ఏమైనా ఇబ్బందులు, వ్యక్తిగత సమస్యలు ఎదురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో రోగికి వైద్య సహాయం అందించేందుకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తారన్నారు. సకాలంలో వైద్య సహాయం అందించి, ప్రాణాపాయం నుండి రోగి ప్రాణాలను కాపాడతారన్నారు. వైద్య వత్తికే జీవితాన్ని అంకితం చేసి సేవలందిస్తున్న వైద్యులను ప్రత్యక్ష దైవాలతో సమానంగా భావించి సత్కరించుకోడం అదష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వ వైద్యులు నిత్యం ఎంతో మంది నిరుపేదలకు వైద్యసహాయం అందిస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేరుస్తున్నారన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : జెసి, ఎంఎల్‌ఎలు

ప్రజాశక్తి-యంత్రాంగం

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేయటం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమానికి రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, జెసి డాక్టర్ అపరాజిత సింగ్, అవనిగడ్డ, పామర్రు, గన్నవరం ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్‌బాబు, కైలే అనిల్‌కుమార్, డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం జరిగిన జగనన్న సురక్ష సభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడారు. ఘంటసాల : మండలంలోని తెలుగురావుపాలెంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజితసింగ్, మచిలీపట్నం డివిజన్ ఆర్డీవో ఐ.కిషోర్ పాల్గొన్నారు. తెలుగురావు పాలెం గ్రామంలోని ఆలపాటి అబ్రహం, డొక్కు



చల్లపల్లిలో



పమిడిముక్కలలో

వెంకటేశ్వరరావు, నల్లూరి శ్రీలక్ష్మి, జుజ్జువరపు లక్ష్మి, గాజుల విజయలక్ష్మి, ఆలపాటి లక్ష్మి తదితరులకు వివిధ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తెలుగురావుపాలెం గ్రామంలో మొత్తం 544 దరఖాస్తులు ప్రజల నుంచి వచ్చాయని, అందులో 533 దరఖాస్తులు అంగీకరించబడ్డాయని తెలిపారు. తెలుగురావు పాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, ఘంటసాల మార్కెట్ యార్డ్ చైర్మన్ వేమూరి వెంకటరత్నం, ఘంటసాల ఏఎంసి డైరెక్టర్ పైడిపాముల అశోక్ రత్నకుమారి, ఘంటసాల తహశీల్దార్ బి.రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మండల కేంద్రమైన పమిడిముక్కల సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ మాట్లాడారు. ఎంపిపి కాసాని వేదసుప్రజ, ఎంపిడిఒ సుధా ప్రవీణ్, తహశీల్దార్ బి.రాజ్యలక్ష్మి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, కో ఆప్షన్ సభ్యులు దినాయత్ ఆలీ, ఆర్‌బికె అధ్యక్షులు కొణతం శ్రీనివాసరావు, ఐసిడిఎస్ ఉయ్యూరు ప్రాజెక్టు అధికారి, ఇఒ అండ్ పిఆర్‌డి వెంకటేశ్వరావు, వైసిపి పమిడిముక్కల మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, అగినపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, వైసిపి నాయకులు పాతూరు చంద్రపాల్, శొంటి వెంకటేశ్వరావు, మారపాక మహేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు గురిందపల్లి వంశీ, పమిడిముక్కల సర్పంచ్ ముళ్ళపూడి సునీత, స్థానిక ఏఎన్ఎం లక్ష్మి, పిఆర్‌ఎఇ శరాబందిరాజు, పమిడిముక్కల ఎస్‌ఐ సత్యనారాయణ, వీరంకిలాకు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు మైనేని కోటేశ్వరరావు, వేమూరి రమేష్, కంబపు రాంబాబు, పెనుమత్స్య రమేష్, ప్రసాద్, జగన్ తదితరులు



చల్లపల్లిలో

పాల్గొన్నారు. **అవనిగడ్డ :** జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ఎమ్మెల్యే రమేష్ బాబు తెలిపారు. శనివారం మండల పరిధిలోని అశ్వరావు పాలెం సచివాలయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. తహశీల్దార్ ఎల్ వి ఎస్ రామకృష్ణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో పి.శైలజ కుమారి, ఎంఇఒ ఎన్.శివశంకరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైసిపి కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, గ్రామ పార్టీ కన్వీనర్ దాసినేని భాగ్యరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన 240 మందికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. గుడ్లవల్లేరు సచివాలయం1 కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో గుడివాడ ఆర్డీఓ పద్మావతి మాట్లాడారు. వైసిపి నాయకులు పాలేటి చంటి, వైస్ ఎంపీపీ సాయిన రవికుమార్, ఎంపీడీవో దారం శ్రీనివాస్, తహశీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తానా, ఈవోపీఆర్డి దిలీప్ కుమార్, డిప్యూటీ తహశీల్దార్ కనకదుర్గ, గ్రామ కార్యదర్శి ఏ జె ఎల్ నరసింహారావు, చిన గొన్నూరు సర్పంచ్ కోటపోలు నాగు, దోకిపర్రు సర్పంచ్ జ్యోతి, మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సచివాలయ, పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉంగుటూరు (గన్నవరం) : బాపులపాడు మండలం ఎ.సీతారాంపురం, అంపాపురం గ్రామాల పరిధిలోని సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ హాజరై ధృవీకరణ పత్రాలను అందజేశారు. మండల స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఉంగుటూరు మండలం ఆమదాలపల్లి, కొయ్యగూరపాడు, గారపాడు గ్రామాల పరిధిలోని ఆమదాలపల్లి గ్రామ సచివాలయంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎంపీపీ సరోజినీ, ఎంపీడీవో శేషగిరిరావు హాజరయ్యారు. **గుడివాడ :** గుడివాడ రూరల్ మండలం లింగవరం గ్రామ పంచాయితీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపును ఎంపిపి గద్దె పుష్పరాణి, జడ్‌పిటిసి గోళ్ళ రామకృష్ణ ప్రారంభించారు. అర్జీదారులకు ధృవపత్రాలను అందజేశారు. మండల ప్రత్యేక అధికారిణి కంభంపాటి రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపిడిఒ వెంకటరమణ అర్‌డ్లబూఎస్ ఎఇ డి.వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు. **ఉంగుటూరు (గన్నవరం) :** ఉంగుటూరు మండలం ఆముదాలపల్లి సచివాలయం, కొయ్యగూరపాడు,గారపాడు గ్రామాల్లో జగనన్న సురక్ష' ప్రత్యేక క్యాంపునకు ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు అధ్యక్షత వహించారు. ఎంపిపి వి.సరోజిని, సర్పంచ్‌లు డొక్కు వెంకటరమణమ్మ, కొడాలి సుకన్య, కె.మాధవి, ఎంపిటిసి సభ్యులు డి.వెంకట బాపినీడు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా గన్నవరం శాసన సభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ మాట్లాడారు. అర్జీదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. పంచాయతీ కార్యదర్శి జి.సత్య సాయిబాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, జి.బాలాస్వామి సచివాలయ కన్వీనర్ డొక్కు సాయి, గృహసారథులు కె.నాంచారయ్య, చందు శివ నాగేశ్వరరావు, చింతపల్లి ప్రభాకరరావు, నరిశెట్టి శ్రీనివాసరావు, ఆర్.అమల కుమారి, జి.కృష్ణారావు, ఆర్.అనిల్, టి.స్వరూపరాణి, కె.రవీంద్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **పెనమలూరు :** కంకిపాడు మండలం దావులూరు సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. తహశీల్దార్ టి.ఎస్.ఎన్.మూర్తి, ఎంపిడిఒ ఉదయభాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, జెడ్పీటీసీ సభ్యులు బి.కోటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు బి.సురేష్, పంచాయతీ కార్యదర్శి, విఆర్‌ఒ, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



గుడ్లవల్లేరులో

సిపిఐ నాయకుడు దగాని సంగీతరావు మృతి

ప్రజాశక్తి- మొవ్వ

పామర్రు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి, ఉమ్మడి కృష్ణాజిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దగాని సంగీతరావు విజయవాడలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. శుక్రవారం కాజ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో అస్వస్థతకు లోనయ్యారు. ప్రాథమిక చికిత్స అనంతరం బందరు, అక్కడ నుంచి విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కన్నుమూశారు. కమ్యూనిస్టు పార్టీ కుటుంబానికి చెందిన ఆయన కాజశివారు ఎం ఎం పల్లెలో జన్మించారు. 2014లో అసెంబ్లీకి సిపిఐ తరపున పోటీచేశారు. ఆయన భౌతికకాయాన్ని వివిధ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్సీ , వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి జల్లి విల్సన్, సిపిఐ రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.రఘు, జిల్లా కమిటీ సభ్యులు శీలం నారాయణరావు, వై.మధు, సిఐటియు మొవ్వ మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, జిల్లా అధ్యక్షురాలు చేబ్రోలు బసవపూర్ణ, సిపిఎం నాయకుడు ముద్దుల బసవరావు,ఆర్ మురహరెడ్డి,ఉప్పలపు వెంకటాద్రి ,గోకపై మోహన్ రావు ,దగాని రాయప్ప, సిపిఐ నాయకుడు చెరుకూరి శ్రీనివాసరావు, కోదాటి నారాయణరావు, కోసూరు అప్పారావు, అడ్డాడ ప్రసాద్, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, జిల్లా రైతు సంఘం నాయకులు అట్లూరి వెంకటేశ్వరరావు, మల్లిపెద్ది రత్న కుమారి నివాళు లర్పించారు.



సర్పంచ్‌కు వినతి పత్రం

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఇంటింటా జనసేన కార్యక్రమంలో భాగంగా పులిగడ్డ పంచాయతీలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పంచాయతీలోని 2,3,4 వార్డులలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని ప్రజలు తెలిపారు. గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్‌ను నాయకులు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. వీధి దీపాలు సమస్యకు పరిష్కారం చూపకపోతే పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, గ్రామ పార్టీ అధ్యక్షులు మండలి ఉదయ్, మండలి శివప్రసాద్, షేక్ ఫరీద్, తుంగల నరేష్,పవన్ కళ్యాణ్, వార్డు సభ్యులు మునిపల్లి శ్రీలక్ష్మి, భోగాది రాజ్యలక్ష్మి, కృష్ణకుమారి, రోహిత్, లక్ష్మణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-ఉయ్యూరు

కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ జి.గీతాబాయి అన్నారు. శనివారం కాటూరు ప్రాథమిక కేంద్రం సందర్శనలో భాగంగా కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాటూరు గ్రామంలో 60 మందిని ఎంపిక చేసి కంటి పరీక్షలు నిర్వహించారు. వారిలో 51 మందికి పరీక్షలు నిర్వహించి 25 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరుగురికి ఆపరేషన్ చేయించుకోవాలని సూచించారు. అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేయనున్నారు. డెంగ్యూ వ్యాధి నిరోధక టీకాలు కంటి వెలుగు లెప్రసీ డిటెక్షన్ క్యాంపెయిన్, జాతీయ కార్యక్రమం గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ జి.దీప వివరించారు. డెంగ్యూ నివారణ మాసోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.

ఘనంగా ఎఐఐఇఎ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) 73వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ (ఐసిఇయు) ఆధ్వర్యంలో శనివారం డివిజన్ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఐఇఎ పతాకాన్ని యూనియన్ అధ్యక్షులు జె.సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం సభ్యులందరూ మానవహారంగా ఏర్పడి జాతీయ ఇన్సూరెన్స్ రంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ పూనారు. ఈ సందర్భంగా ఐసిఇయు ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఎఐఐ ఈ ఎ చరిత్ర పోరాటాల చరిత్ర అని, సైద్ధాంతిక పటుత్వం కలిగిన నాయకత్వం ఎఐఐఇఎను దేశ కార్మికోద్యమ చరిత్రలో అగ్రభాగాన నిలబెట్టేలా చేసారని పేర్కొన్నారు. ప్రభుత్వరంగ సంస్థలని ప్రయివేటీకరణ చేయాలనే విధానాలను వేగవంతం చేస్తున్న ప్రస్తుత తరుణంలో మరింత సంఘటితంగా ఐక్య ఉద్యమాలను నిర్మించాల్సిన బాధ్యత చైతన్యవంతమైన ఎఐఐఇఎ సభ్యుల కర్తవ్యమని పిలుపునిచ్చారు. అనంతరం పలువులు నాయకులు ప్రసంగిస్తూ ఎఐఐఇఎ కేవలం ఉద్యోగుల ప్రయోజనాల కోసమే కాక సామాజిక బాధ్యతతో పనిచేసే ఉద్యోగ సంఘమని పేర్కొన్నారు. ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తక్షణమే స్పందిస్తుందని, ఆపదలో ఉన్న ప్రజానీకాన్ని ఆదుకుంటూ ఆసరాగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు , టి. చంద్రపాల్, ఎల్. రాజశేఖర్, వి.ఆర్.ఎన్. ఠాగూర్, ఎస్.వి. రత్నారావు, ఎ. శ్రీనివాస రావు, బి.హెచ్. మాధుర్, యం.వై.వి.ఎస్.ఆర్.సుబ్రహ్మణ్యం, వై స్వామినాథ్. ఎస్. ధనుంజయ రావు, టి. నాగయ్య, ఏజెంట్స్ యూనియన్ నాయకులు కె. రాజారావు తదితరులు పాల్గొని నాయకత్వం వహించారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న కిశోర్‌కుమార్

రాయపూడి వేణుకు సిపిఎం, జనసేన పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఉమ్మడి కష్ణాజిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు తల్లి అన్నపూర్ణమ్మ ఇటీవల మతి చెందిన విషయం తెలిసిందే. వేణుగోపాలరావు ఇంటి వద్దకు వెళ్లి సిపిఎం నాయకులు ఆవుల బసవయ్య, జనసేన పార్టీ కోడూరు మండల అధ్యక్షులు మర్రే గంగయ్య, పిట్టలంక గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు కడప శ్రీనివాస్, కోట రాంబాబు ఆయన తల్లి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

నేడు ఫ్యాప్టో ఉమ్మడి జిల్లాల సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఆదివారం మచిలీపట్నంలోని జి కన్వెన్షన్ హాలులో జరగనున్న ఫ్యాప్టో ఉమ్మడి జిల్లా సదస్సులో పాల్గొనాల్సిందిగా ఉపాధ్యాయులు, ఉద్యోగులను కోరుతున్నట్లు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.కనకారావు పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ లోని యుటిఎఫ్ ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని ఆయన తప్పుబట్టారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి జె గోపాలకృష్ణ, యుటిఎఫ్, ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజల మనిషి ప్రభాకరరావు

విస్సన్నపేట : సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ జడ్‌పిటిసి మర్సకట్ల ప్రభాకర్‌రావు సంతాప సభ శనివారం విస్సన్నపేటలోని శ్రీరామ్‌మూర్తి ఆటో వర్కర్ యూనియన్ ఆఫీసులో జరిగింది. సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, సిఐటియు మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం అధ్యక్షత వహించారు. సభలో మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు మాట్లాడుతూ ప్రభాకరరావు ప్రజల మనిషి అన్నారు. విస్సన్నపేట జేడ్పీటీసీగా గెలుపొంది ప్రజలకి ఎనలేని సేవ చేశారన్నారు. నిరంతరం కష్టపడిన వ్యక్తి అన్నారు. ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపిపి ఓలేటి దుర్గారావు, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, లిబరేషన్ రాష్ట్ర నాయకులు హరినాథ్, న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పశువులేటి కోటేశ్వరరావు, యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మేకల కుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డల రాంబాబు. సిపిఎం తిరువూరు రూరల్ కార్యదర్శి ఆలీబాబా, జనసేన నాయకులు తోట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తిరువూరులో సభ

ప్రజాశక్తి-తిరువూరు: విద్యార్థి ఉద్యమ నేత, ప్రజా ఉద్యమాల నాయకుడు, సిపిఎం తిరువూరు డివిజన్ మాజీ కార్యదర్శి, మాజీ జడ్‌పిటిసి మర్సకట్ల ప్రభాకరరావు సంతాప సభ తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివా రం మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని సిపిఎం తిరువూరు పట్టణ, రూరల్ కమిటీల కార్యదర్శులు మేకల నాగేంద్ర ప్రసాద్, సాంబారు వెంకటేశ్వరరావు తెలిపారు. పార్టీ నాయకులు, సభ్యులు, సానుభూతి పరులు, అభ్యుదయ, ప్రజాతంత్రవాదులు హాజరుకావాలని కోరారు.

15, 16 తేదీల్లో అమెజాన్ ప్రైమ్ డే ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 15, 16 తేదీలలో అమెజాన్ ప్రైమ్ డే పేరుతో ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు అమెజాన్ ప్రైమ్ సంస్థ డైరెక్టర్ రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. డిస్కవర్ జాయ్ పేరుతో ఆఫర్లను ప్రారంభించామని, జులై 15వ తేదీన ఉదయం 12 గంటలకు ప్రారంభమై, 16వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే షాపింగ్‌లో ప్రతి ఒక్కరూ తమకు కావాల్సిన వస్తువునలు కొనుగోలు చేసే మంచి అవకాశం కలుగుతుందిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న కాలంలో మరిన్ని కొత్త ఆఫర్లను అందించనున్నట్లు తెలిపారు.

తాగునీటిపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రతిఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో రాయల్ ఛాలెంజ్ సంస్థ సరికొత్తగా ప్యాక్ చేయబడిన తాగునీటిని మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ రుచిరా జైట్లీ ఒక ప్రకటనలో తెలిపారు. తాగునీటి సమస్యలను ప్రతి ఒక్కరికీ తీర్చాలనే ఉద్దేశంతోపాటు, నీటికి పొదుపుగా వాడలనే విషయంలోనూ పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ సంస్థ వినియోగదారుల కోసం ప్రతి ఏటా సరికొత్తగా ఉత్పత్తులను తీసుకువస్తుందని ఇందులో భాగంగానే త్రాగునీటిని తీసుకువచ్చినట్లు తెలిపారు. దీనిపై విస్తృతస్థాయిలో ప్రచారం కూడా కల్పిస్తున్నామని తెలిపారు.

ఆర్‌టిసి ప్రైవేటు బాట

ప్రభుత్వ ఆధీనం మాటున అన్నీ కుదింపే



వీక్షణం



ప్రజాశక్తి-విజయవాడ: కర్ణుడి మరణానికి వంద కారణాలన్నట్లు ఎపిఎస్‌ఆర్‌టిసి చితికిపోవడానికి ప్రభుత్వ అవలంభిస్తోన్న విధానాలు కారణమవుతున్నాయి. పేరుకు మాత్రం ఆర్టీసీని ప్రజారవాణా సంస్థ అని చెప్పుకుంటూనే లోపల మాత్రం ప్రయివేటీకరణ విధానాలు క్రమంగా అమలు జరుగుతున్నాయి. ఫలితంగా రానున్న కాలంలో ఎపిఎస్‌ఆర్‌టిసి స్థానంలో ప్రయివేటు బస్సులు (హైయర్ బస్సులు) పూర్తిస్థాయిలో ఆక్రమించినా ఆశ్చర్యపోవాల్సిన పని లేదని కార్మిక సంఘాలతో పాటు సంస్థలోని ఉద్యోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంస్కరణల్లో భాగంగా ఆర్టీసిలో ఇప్పటికే అనేక రూపాల్లో ప్రయివేటీకరణ అమలు జరుగుతుంది. బడ్జెట్ కేటాయింపులు కాగితాలకే పరిమితం తప్ప... ఆచరణలో ప్రభుత్వం నుంచి ఒక్క పైసా విడుదల కావడం లేదు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసంగా బడ్జెట్ కేటాయింపు కూడా చేసే సాహసం ఈ ప్రభుత్వం చేయలేకపోయిందని ఉద్యోగులు మండిపడుతున్నారు. ఎంతో ప్రాధాన్యత కల్గిన విజయవాడ గ్యారేజీల్లాంటి దానిలో ఆయా సెక్షన్‌లో ప్రతి పనికి ఆర్టీసి ఉద్యోగుల స్థానంలో ప్రయివేటు వారిని భర్తీ చేసుకునే పనిలో ఆర్టీసి అధికారులు నిమగ్నమయ్యారు. ఈ విభాగంలోని ఆయా సెక్షన్లలోని పనిని బిట్లుగా విభజించి, పనిని ప్రయివేటు కంపెనీలకు అప్పగిస్తున్నారు. టైర్లు, కమాన్‌ప్లేట్లు ఇలా ప్రతి విభాగంలో పనిని చేయించడానికి ఆర్టీసి కార్మికులను తొలగించి, ప్రయివేటు వారికి సంస్థ అప్పగించే పనిలో ఉందని కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి. 2007-08 సంవత్సరాల్లో ఆర్టీసిలో ప్రవేశపెట్టిన సుమారు 120 సిఎన్‌జి ఆర్డినరీ బస్సులన్నింటినీ కాలం చెల్లాయని వాటిని స్క్రాప్‌కు పంపించారు. అయితే ఆ తరువాత జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం పేరుతో 2010లో తీసుకొచ్చిన సిఎన్‌జి మెట్రో సుమారు 130 సర్వీసుల్లో ప్రస్తుతం 70 సర్వీసుల వరకు నడుస్తున్నట్లు తెలిసింది. ఇవి కూడా ఇబ్రహీంపట్నం, విద్యాధరపురం, గవర్నర్‌పేట-2 డిపోల్లో నడుపుతున్నారు. ఒక్క గవర్నర్‌పేట 2 డిపో పరిధిలోనే 35 సర్వీసుల వరకు నడుపుతున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే...ఈ 130 సిఎన్‌జి మెట్రో సర్వీసుల్లో 70 మాత్రమే ఉండగా, మిగిలిన వాటి స్థానంలో రాష్ట్రంలోని ఆయా డిపోల నుంచి ఒకటి, రెండు చొప్పున తీసుకొచ్చి, విజయవాడ సిటీలో నడుపుతున్న సర్వీసులు కూడా ఎటువంటి కండీషన్ లేక రన్నింగ్‌లో ఎక్కడ అగుతాయో అన్నట్లుగా ఉన్నా కానీ వాటిని అతి బలవంతంగా రోడ్లపై తిప్పుతున్నారు. ఆర్టీసి డ్రైవర్లకు వీటిని నడపాలంటేనే నగరంలోని ఇరుకైన రహదారులపై కత్తిమీద సాములాగే ఉందని డ్రైవర్లు వాపోతున్నారు. మరో విచిత్రకరమైన విషయం ఏమిటంటే ఈ 70 సిఎన్‌జి మెట్రో సర్వీసుల్లో కూడా కొన్ని సర్వీసులకు రెడ్ కలర్ పెయింట్ వేసి, ఆర్డినరీ సర్వీసుల కింద కొన్ని రూట్లకు నడుపుతున్నారు. మిగిలిన మెట్రో సర్వీసులను నడుపుతున్న క్రమంలో చెడిపోయి, ఆగిపోతే...వీటి స్థానంలో రెడ్ కలర్ వేసిన ఆర్డినరీ సర్వీసులను సైతం మెట్రో సర్వీసుల కింద చార్జీలు వసూలు చేస్తూ ఆర్టీసి యాజమాన్యం ప్రయాణికులను దోపిడీ చేస్తున్నట్లు తెలిసింది. ఎక్కువగా కాలం చెల్లిన, పార్ట్స్ దెబ్బతిన్న వాటినే అతి బలవంతంగా రోడ్లపై నడుపుతూ ప్రయాణికుల జీవితాలతో ఆర్టీసి యాజమాన్యం చెలగాటమాడుతుందని కార్మిక సంఘాలు, ప్రయాణికులు తీవ్రంగా మండిపడుతున్నారు. డీజిల్ ద్వారా నడిచే సర్వీసులకన్నా... సిఎన్‌జి సర్వీసుల వల్ల వాతావరణ కాలుష్యం అంతగా ఉండదని, ఫైర్ అయ్యే అవకాశాలు చాలా తక్కువని, అయినా వీటిని క్రమంగా రద్దు చేసే పనికి ప్రభుత్వం పూనుకుందే తప్పా...నిధులు కేటాయింపులు చేసి, విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలో నడిపే పరిస్థితి కనిపించడం లేదని తెలుస్తుంది. ఒక వైపున సర్వీసులను తగ్గించడంతో పాటు వాటి స్థానంలో ప్రత్యమ్నాయంగా కొత్త సర్వీసులను ఏర్పాటు చేయకపోగా, కార్మికులపై అధిక పని భారం మోపుతున్నారు. గతంలో ఉన్న రూట్ల స్థానంలో మరికొంత అదనంగా రూట్ పెంచేసి, ఎక్కువ పని గంటలు చేయిస్తున్నారు. గతంలో ఎనిమిది గంటల పని విధానం స్థానంలో ప్రస్తుతం ఎక్కువుగా...తప్పని సరి అన్నట్లు డబల్ డ్యూటీ చేయిస్తూ 12 గంటలకు పైగా కార్మికులతో పని చేయిస్తున్నారు. దీని వల్ల కార్మికులు తీవ్ర అనారోగ్య సమస్యలతో పాటు కొత్తగా తీసుకునే పరిస్థితి లేకపోవడంతో ఉన్న వారిపైనే పని భారం పెరిగిపోతోందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రూట్ నెంబర్-3 చిట్టినగర్ నుంచి ముత్యాలంపాడులోని గవర్నమెంట్ ప్రెస్ వరకు గతంలో ఉన్న సర్వీసును కాస్త చిట్టినగర్ నుంచి కబేళా వరకు మార్చి వేసి, సర్వీసు ట్రిప్‌లు పెంచేసి, పని చేయిస్తున్నారు. అలాగే రూట్ నెంబర్- 31 పాలఫ్యాక్టరీ నుంచి ఆటోనగర్ వరకు నడిపే సర్వీసును వైఎస్‌ఆర్ కాలనీ నుంచి ఆటోనగర్‌కు నడుపుతున్నారు. 1998లో 1600 మంది వరకు పని చేసిన విద్యాధరపురం వర్క్‌షాపులో ప్రస్తుతం కేవలం 150 నుంచి 160 లోపులోనే ఆయా విభాగాల్లో పర్మినెంట్ కార్మికులు పని చేస్తున్నట్లు తెలిసింది. మిగిలిన కొద్ది మంది కార్మికులు ఔట్ సోర్సింగ్ పద్దతిపై పని చేస్తున్నారు. క్రమంగా ప్రయివేటు కార్మికులను తీసుకొని పీస్ రేట్‌న పని చేసే విధానాన్ని తీసుకొచ్చి, రిటైర్డ్ అయినా, మృతి చెందిన వారి స్థానంలో కొత్తగా భర్తీ చేసే పరిస్థితి లేకుండా పోయిందని, దీని వల్ల ఆర్టీసి వివిధ రూపాల్లో నష్టపోతోందని కార్మిక సంఘాలు, కార్మికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతా ఔట్‌సోర్సింగ్ అనే పద్ధతిలో ఆర్టీసి కార్మికుల భర్తీ విధానం నడుస్తుంది.

శాకంబరీదేవిగా దుర్గమ్మ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శాకాంబరీ దేవి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దుర్గమ్మ శాకంబరీ దేవిగా యాత్రికులకు దర్శనమిచ్చారు. దేవాలయ అధికారులు పలు రకాల కూరగాయలు, ఆకుకూరలతో దేవాలయ ప్రాంగణం అంతా



తీర్చిదిద్దారు. శనివారం యాగశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ పాల్గొన్నారు. శాకంబరీ ఉత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు దేవస్థానంలో వివిధ శాఖములతో (ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు) తో తయారు చేసిన కదంబాన్ని యాత్రికులకు ప్రసాదంగా పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, చింకా శ్రీనివాసరావు, బచ్చు మాధవీ కష్ణ, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ పాల్గొన్నారు. దుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వి.సుజాత, సుబ్బారెడ్డి దంపతులు, శ్రీనివాసరెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. దుర్గమ్మకు పలు భక్త బృంద సభ్యులు శనివారం ఆషాడ సారె సమర్పించారు. పామర్రు నుండి భవానీ బృందం, విజయవాడ నుండి మారుతి లలితా మండలి వారి బందం, రత్నకుమారి బృందం, రేవతి బృందం సారె సమర్పించారు.

లా కమిషన్‌కు అభిప్రాయాలను తెలియజేయాలి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

మత విశ్వాసాలను రాజకీయాలతో జోడించి రాజ్యాంగం స్వరూపాన్ని మార్చే ప్రయత్నం బిజెపి చేస్తుందని ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ షేక్ మునీర్ అహ్మద్ అన్నారు. లబ్బీపేటలోని సంస్థ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజ్యాంగ అధికరణ 44 ప్రకారం యూనిఫామ్ సివిల్ కోడ్ రాజ్యాంగ ఆదేశిక సూత్రాల్లో ఉన్నప్పటికీ రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు హక్కులను కాపాడే అధికరణలను హననం చేస్తుందన్నారు. ఇదే అంశంపై లా కమిషన్ జులై 14లోపు ప్రజాభిప్రాయ సేకరణ కోరిందన్నారు. ప్రజా సంఘ సంస్కర్తలు, ఆలోచనా పరులు, మేధావులు తమ అభిప్రాయాలను లా కమిషన్‌కు తెలియజేయాలన్నారు.

గోయాజ్ సిల్వర్ షోరూం ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ప్రముఖ సినీ నటి శ్రీ లీల విజయవాడలో సందడి చేశారు. సిల్వర్ ఆభరణాల తయారీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును పొందిన ప్రముఖ గోయాజ్ సిల్వర్ సంస్థ మూడో షోరూమ్‌ను విజయవాడలో శ్రీలీల శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి శ్రీలీల మాట్లాడుతూ షోరూమ్‌లో వెండి ఆభరణాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు.



వైద్యులకు ఆదర్శం బిసి రాయ్

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: డాక్టర్ బి.సి.రాయ్ వైద్యులందరికీ ఆదర్శప్రాయులని ప్రముఖ ప్రొఫెసర్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ డాక్టర్ జె.రవికుమార్ పేర్కొన్నారు. డాక్టర్ బి.సి.రాయ్ జయంతిని పురస్కరించుకుని డాక్టర్ సమరం అధ్యక్షతన వాసవ్య నర్సింగ్ హోమ్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్స్ డే సదస్సులో ఆయన ప్రసంగించారు.



అందరికీ ఆరోగ్యం కావాలని ఆకాంక్షించడమే కాకుండా ఆరోగ్యం కోసం అందరూ ఆలోచించాలి, పాటుపడాలన్నారు. ఆరోగ్యం అంటే కేవలం వ్యాధులు వస్తే చికిత్స చేయడమే కాదని, అసలు వ్యాధులకు కారణమయ్యే పరిస్థితులని నివారించడమే అన్నారు. వ్యాధి చికిత్స కన్నా నివారణే మిన్న అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం, అలాగే ప్రైవేటు రంగంలో ఉన్న వైద్యులంతా దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మారు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్

పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని డిగ్రీ కాలేజీ సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం పశ్చిమంలో పలువురి సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ నాయకులు ఎస్.కె. సలీమ్, సాయి పాల్గొన్నారు.